విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి



అమరచింతలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

కొత్తకోట: మండలంలోని అమడబాకుల మోడల్ స్కూల్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి తెలిపారు. స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పి.విశ్వేశ్వర్, గాడీల ప్రశాంత్, రాములుయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మదనాపురం: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య కోరారు. సోమవారం మదనాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంనారాయణ, ఎంపీటీసీ కురుమయ్య, మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, హనుమాన్‌రావు, రవీంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, చాంద్‌పాషా, సీడీసీ డైరెక్టర్ బాలు, హెచ్‌ఎం నిర్మలాదేవి, శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

వీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తోడ్పాటునిస్తూ విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు స్టడీ మెటీరియల్‌ను రూపొందించి ఉచితంగా అందిస్తున్నామని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. రూ.20లక్షల వ్యయంతో 3,500 ఇంగ్లిష్ మీడియం, 1,500 తెలుగు మీడియం స్టడీ మెటీరియల్ బుక్కులను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, మద్దిలేటి, నజీర్‌అహ్మద్, శివలీల, విజయభాస్కర్‌రెడ్డి, సిరాజ్, వెంకటయ్య, విజయలక్ష్మి, చంద్రకళ, వెంకటేష్, అక్తర్‌పాష ఉన్నారు.

అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలో మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని వీజేఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో పదోతరగతి చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలలో ప్రాధానోపధ్యాయులు బలరాముడు, కరుణాకర్, ఉపద్యాయులు పాండు, వెంకటన్న, సురేష్, విజయ ప్రకాష్, కవిత, రాములు, మధు పాల్గొన్నారు.

గురుకుల పరీక్ష రాసే విద్యార్థులకు..

పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతూ గురుకుల పరీక్ష రాస్తున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన రవికుమార్‌రెడ్డి రూ.10 వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులలో 5వ తరగతి ప్రవేశం కోసం ప్రిపరేషన్ అవుతున్న 18 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అడిగిన వెంటనే తన వంతు తోడ్పాటునందించిన దాతకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు హెచ్‌ఎం బద్రూనాయక్ తెలిపారు. ఇప్పటి వరకు మా పాఠశాలకు వివిధ రూపంలో రవికుమార్‌రెడ్డి దాదాపుగా రూ.లక్ష వరకు సాయం చేసినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యయాదవ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



దావాజిపల్లిలో..



మదనాపురంలో..



అమడబాకుల మోడల్ స్కూల్‌లో..

క్లుప్తంగా

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



కొత్తకోట: 18వ నేషనల్ అంతర జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు కొత్తకోట గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భారతి అనే విద్యార్థిని ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం మాలతి తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే పోటీల్లో భారతి డిస్కస్ త్రోలో పోటీపడనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల పీఈటీ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం భారతిని అభినందించారు.

విరాళం అందజేత



కొత్తకోట: పట్టణ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహ ఏర్పాటుకు పట్టణంలోని శ్రీపద్మావతి ట్రేడర్స్ యజమాని విశ్వనాథం శంకర్‌శెట్టి తన వంతు సాయంగా రూ.25వేలు విరాళం అందజేశారు. మహోన్నతమైన కార్యక్రమంలో దాతలు పాల్గొని తమ సహాయసహకారాలు అందించాలని విగ్రహ ఏర్పాటు నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో హిందూవాహిని సభ్యులు ప్రహ్లాద, శ్రీకాంత్‌యాదవ్, గుంత కళ్యాణ్ ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



పాన్‌గల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు హత్ సే హత్ జోడో యాత్రను సోమవారం సోమశిల నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, చంద్రయ్య, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



కొత్తకోట: మండలంలోని వడ్డెవాట శివారులోని సర్వేనంబర్ 263లో 6గుంటల భూమిలో గ్రామ పంచాయతీ, తహసీల్దార్ అనుమతితో ఎరుకలి మణెమ్మ, బాలకిష్టన్న షెడ్ ఏర్పాటు చేసుకొని పందులను పెంచుతున్నారు. పందుల షెడ్ పక్కన గల భూమి యజమానులు సుదర్శన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, గంగాధర్ మా భూమి పక్కన ఎందుకు పందులను పెంచుతున్నారని, ఈ భూమి తమదంటూ పందుల పెంకందారులపై దురుసుగా మాట్లాడటంతో పాటు దాడి చేసి పందుల షెడ్‌కు నిప్పు పెట్టారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

విజేతలకు అభినందన



పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): ఈ నెల 4, 5వ తేదీల్లో సూగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి, ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులను సర్పంచు వినీలా రాణి, హెచ్‌ఎం కురుమయ్య, పీఈటీ నిరంజన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇదే విధంగా భవిష్యత్‌లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మండలానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బాలరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీజేపీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు సాయికృష్ణగౌడ్ పార్టీ జెండాను ఎగురవేసి సమావేశాలను ప్రారంభించారు. రాష్ట్రంలో భవిష్యత్ బీజేపీదే అని అన్నారు. సమావేశంలో జలాల్ శివుడు, సత్యనారాయణగౌడ్,

పెబ్బేరు ఎస్‌ఐగా జగదీశ్‌రెడ్డి



పెబ్బేరు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా జగదీశ్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ రామస్వామి బదిలీపై డీఎస్‌బీ, వనపర్తికి వెళ్లడంతో ఆయన స్థానంలో జగదీష్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.

బాలికల ప్రతిభ



కొత్తకోట రూరల్ (పెద్దమందడి): పెబ్బేరు మండలంలోని సూగూరు జెడ్పీహెచ్‌లో ఈనెల 4, 5 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పాఠశాల కబడ్డీ పోటీల్లో మండలంలోని బలిజపల్లి జెడ్పీహెచ్‌ఎస్ బాలికల కబడ్డీ జట్టు పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆదివారం జరిగిన ఫైనల్లో వనపర్తి బాలికల జట్టుతో బలిజపల్లి జెడ్పీహెచ్ బాలికలు తలపడగా హోరాహోరీగా జరిగిన పోటీల్లో బలిజపల్లి బాలికలు విజేతగా నిలిచారు. మొదటి బహుమతి సాధించిన జట్టుకు రూ.10వేల నగదును నిర్వాహకులు అందజేశారు. మొదటి బహుమతి సాధించిన విద్యార్థినులను జెడ్పీచైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అభినందించి ట్రోఫీని అందజేశారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని విజయం సాధించేందుకు కృషి చేసిన వ్యాయమ ఉపాధ్యాయుడిని ఎంఈఓ జయశంకర్ అభినందించారు.

క్రీడాకారులకు ఆర్థికసాయం



క్రీడాకారులకు ఆర్థికసాయం అందిస్తున్న యాదయ్య

ఖిల్లాఘనపురం: మండలం నుంచి జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన క్రీడాకారులకు ఖిల్లాఘనపురం స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. 2022 డిసెంబర్‌లో వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న యుగేందర్, సంజీవ్, లక్ష్మీనరసింహ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 10 నుంచి 12 వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్న 18వ జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైనట్లు యాదయ్య తెలిపారు. యుగేందర్ జాతీయ క్యాంప్, సంజీవ్ 600 మీటర్ల పరుగు పందెం, లక్ష్మీనరసింహ 60 మీటర్ల పరుగు పందెం పోటీల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. క్రీడాకారులు అక్కడికి వెళ్లడానికి ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.9 వేల ఆర్థికసాయం అందించామన్నారు. కార్యక్రమంలో పర్వతాలు, నాగరాజు, మాన్య, భాస్కర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట: మండలంలోని నాచారంపేట అనుబంధ గ్రామమైన ఓట్లంపూడితండాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5లక్షల వ్యయంలో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీపాద, సర్పంచ్ చంద్రకళ భూమిపూజ చేశారు. అనంతరం నాచారంపేటలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వామన్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారని, తద్వారా తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు విశ్వేశ్వర్, నాటవెల్లి మాజీ సర్పంచ్ నాగేష్, లక్ష్మణ్‌నాయక్, భీంరెడ్డి, గాడీల ప్రశాంత్, సీడీసీ మాజీ చైర్మన్ జగన్‌మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, ఉపసర్పంచ్ రాములమ్మ, వార్డు సభ్యులు తులశమ్మ, మిర్యాలి తదితరులు ఉన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి



వెంగళాయిపల్లిలో కంటివెలుగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూర్: బాలకిష్టాపూర్‌లో సర్పంచ్ తుకరాంనాయక్ ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలోని మూడో వార్డులో కౌన్సిలర్ అశ్విన్‌కుమార్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమీషనర్ రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి యాదవ్ కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం కొనసాగించారు. వైద్యులు నిస్సార్‌అహ్మద్, రంజిత్ రెడ్డి, శివలీల, దీపిక, నిఖిత, హెల్త్‌సూపర్‌వైజర్లు సామ్రాజ్యలక్ష్మి, సురేందర్‌గౌడ్ ఉన్నారు.

అమరచింత: మండలంలోని చంద్రగఢ్ గ్రామంలో సోమవారం వైఎస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. మొదటి రోజు 160 మంది పరీక్షలు నిర్వహించుకోగా 27 మందికి అద్దాలు ఇచ్చారు. 38 మందికి దృష్టి లోపాలకు సంబంధించిన అద్దాలకు సిఫార్స్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నిసార్, డాక్టర్ దీపిక, హెల్త్ సూపర్‌వైజర్ సత్యమ్మ, సురేందర్‌గౌడ్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: అంధత్వ నివారణ కోసం గ్రామాల్లో అవగాహన కల్పించి ఎక్కువ మంది కంటి పరీక్షలు చేయించుకునేలా చూడాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని వెంగళాయిపల్లిలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ కుర్మయ్య, సర్పంచ్ అశోక్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

541 మందికి..

మండల కేంద్రంతో పాటు బుసిరెడ్డిపల్లి, వెంగళాయిపల్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన కంటి వెలుగులో 541 మందికి పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. వీరిలో 57 మందికి అద్దాలు, 28 మందికి కంటి ఆపరేషన్ల నిమిత్తం సిఫార్సు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.



చంద్రగఢ్‌లో..



ఆత్మకూర్‌లో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపుదాం

- టీపీసీసీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్
- కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు



చంద్రనాయక్ తండాలో మిర్చి రైతుతో మాట్లాడుతున్న నాగరాజుగౌడ్

అమరచింత: దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దేశ సంపదను అదానీ చేతుల్లో పెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అసత్య హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం మండలంలోని చంద్రనాయక్‌తండా పంచాయతీ పరిధిలోని తండాల్లో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కే సాత్ హత్‌సే హత్ జోడో యాత్రలో భాగంగా తండాల్లో ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గిరిజన ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.

నిధులు, నియామకాలు ఎక్కడ..

ఎంతో త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి నమ్మక ద్రోహం చేసి నీళ్లు, నిధులు, నియామకాలు పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నా ప్రభుత్వాలు రైతు ఆత్మహత్యలకు కారకులయ్యారని ఆరోపించారు. మతతత్వం పేరిట దేశంలో మారణ హోమం సృష్టించాలనే సంకల్పంతో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది తప్పా సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆలోచించడం లేదని మండిపడ్డారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు. ఇంటికో ఉద్యోగం వస్తున్నదని ఆశ పడిన నిరుద్యోగులు సీఎం కేసీఆర్ మాయ మాటలకు ఘోరంగా మోసపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఏమాయే..

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు అంటూ ఇప్పటికీ మక్తల్ నియోజకవర్గంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. పాదయాత్రలో వ్యవసాయ పోలాల్లో పనులు చేస్తున్న గిరిజన రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంత్‌నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు, శక్తి యాప్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రకాశం, విజయ్, నాగునాయక్, బద్యనాయక్, రహ్మతుల్లా, కృష్టానాయక్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

వనపర్తి టౌన్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలోని డీఈఓ ఆఫీస్‌లో డీఈఓ రవీందర్‌కు యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడ్డు, మెనూ బిల్లులు, గౌరవ వేతనాన్ని నెలనెలా ఇవ్వాలని, మూడు నెలల పెండింగ్ బిల్లులు, జీతాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్‌ఐ, పీఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం, పని భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు లావణ్య, మహేష, ఈశ్వరమ్మ, లక్ష్మి, భాగ్యలక్ష్మి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి



పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా ఎఫ్‌ఎల్‌డబ్ల్యూఈపీ ప్రోగ్రాం కింద పెబ్బేరు మత్స్య కళాశాల విద్యార్థులకు 7 రోజుల ప్రత్యేక శిబిరం నిర్వహిస్తునట్లు అసోసియేట్ డీన్ డా.నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని మత్స్య సహకార సంఘం వారితో సమావేశం నిర్వహించి, సంఘం లావాదేవీలు, రిజర్వాయర్ నుంచి చేపల సేకరణ, సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్ఎస్‌ఎస్ వలంటీర్లు చర్చించి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం మరబోట్లలో మత్స్యకారుల వెంబడి రిజర్వాయర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తిరుగుతూ చేపలు పట్టడం కోసం పలు సూచనలు చేస్తూ, ఆదాయాన్ని మెరుగు పరచుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా.మత్తప్పబావి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భరత్, మత్స్య సంఘం అధ్యక్షుడు కాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



వీపనగండ్లలో మాట్లాడుతున్న డా.వంశీకృష్ణ

వీపనగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకునేలా ఆశావర్కర్లు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో పని చేస్తున్న ఆశావర్కర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గర్భిణుల పేర్ల నమోదులో ఆశా కార్యకర్తలు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేందుకు ఆశాకార్యకర్తలు కృషి చేయాలన్నారు. గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేసి ఉన్నతాధికారులకు చేరవేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి రాజశేఖర్, సూపర్‌వైజర్లు కలమ్మ, విజయకుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పాన్‌గల్: వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గర్భిణుల పేర్లు నమోదు, పరీక్షలు, కాన్పులు, టీబీ, మానసిక ఆరోగ్యం, అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ, కంటి వెలుగు, మందులు తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు

వేతన జీవులకు నిరాశ..

బడ్జెట్ వేతన జీవులకి నిరాశే మిగిల్చింది. పన్నుల విధానంలో తీసుకువచ్చిన సంస్కరణలు అసంబద్ధమైనవి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రూ.ఎనిమిది లక్షల ఆదాయం వరకు అనుమతించి, ఉద్యోగులకు మాత్రం ఐదు లక్షల పన్ను మినహాయింపు చేయడం హాస్యాస్పదం. నూతన పన్ను స్లాబ్ వేతన జీవుల వేతన జీవుల నడ్డి విరిచేదిగా ఉన్నది.

– శ్రీనివాస్‌గౌడ్, ఉద్యోగి, పెబ్బేరు

ఇంకెన్నాళ్లు అంకెల గారడి

ప్రతి ఏడాది లాగానే ఈ సారి కూడా రైతులను మభ్యపెట్టేందుకే అంకెల గారడితో బడ్జెట్‌ను రూపొందించారు. రైతులకు పెద్దపీట వేస్తున్నామని ప్రతిసారి చెబుతున్నట్లుగానే ఈ ఏడాది కూడా చెప్పారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయం కాబట్టి రైతు రుణమాఫీ పేరుతో మళ్లీ మోసం చేసేందుకు సిద్ధమైంది. నాలుగేళ్లుగా రుణమాఫీ ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు ఎందుకు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా నెల లోగా రుణమాఫీ చేయాలి.

– శివయ్య, చిన్నంబావి

వ్యవసాయరంగానికి పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.77,865 కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నదాతపై చిత్తశుద్ధికి నిదర్శనం. వ్యవసాయ రంగానికి రూ.26,931కోట్లు, నీటి పారుదలకు రూ.26,885 కోట్లు రైతు రుణమాఫీకి రూ.6,385 కోట్లు, రైతు బంధుకు రూ.15,075 కోట్లు, రైతుబీమా కోసం రూ.1,589 కోట్లు, ఆయిల్‌పాం సాగుకు రూ.1000 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.

– హనుమాన్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు, మదనాపురం

మహిళలకు రాయితీలేవి?

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గృహిణులకు ఎలాంటి రాయితీలు కల్పించలేదు. వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న తరుణంలో బడ్జెట్‌లో కొంత ఉపశమనం లభిస్తుందని భావించాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గృహిణుల అవసరాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించి నిధులను కేటాయించాలి.

– కృష్ణవేణి, గృహిణి, వీపనగండ్ల